గుళ్ళపల్లి
సుందరమ్మ

దీపావళి కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ

పసువుల అర్పుల్తోటి పాలికాపుల కేకలోటి గొల్లగూడెవంతా గంద్రగోళంగా వుంది. గూడేనికల్లా రత్తమ్మ ఒక్కర్తెదే పెంకుటిల్లు. పాల కోసరం ఒచ్చి పోతున్న వారందర్నీ ఎక్ష్ప్రశ్నలు వేసి విసిగిస్తూ వీధరుగు మీద కాళ్ళు చాచుకుని కూర్చుంది రత్తమ్మ.

అసలు పాలుపోసే నమ్మకంకన్నా, నోటి దురుసుతనంతోనే రత్తమ్మ ఇంత వ్యాపారం జరిపిస్తూందనుకో వచ్చు. ఎంతటి వార్నయినా కళ్ళల్లో దుమ్ము కొట్టేసి పాలల్లో నీళ్ళు కలిపెయ్యడం, ఎవరన్నా ఈ తప్పుని కనిపెట్టేశారంటే, ఒట్లూ, సత్యాలూ వేసి వాళ్ళ నోరు నొక్కెయ్యడం. ఇలాంటి పనులకి నిజంగా రత్తమ్మకి రత్తమ్మే పాటి.

ఒచ్చేపోయే వాళ్ళందర్నీ తనిఖీ చెయ్యడం అయ్యాక తన ఆకలి తెలిసొచ్చింది గావల్ను రత్తమ్మకి. "ఏమేవ్? అమ్మీ?" అంటూ ఇంట్లోకి చూసి ఒక్కకేక పెట్టింది.

"అయిందత్తమ్మా. ఇదుగో ఆరబెడుతున్నా." నిస్త్రాణగా ఒచ్చింది బదులు.

"ఆ, పెడుదువుగాని. ఆకల్తో నా ప్రాణం కాస్తా గుటుక్కుమన్నాక!" సణుక్కుంటూ క్రర సాయంతో ఇంట్లోకెళ్ళిన రత్తమ్మ చెయి కడుక్కుంటూన్న పళాన్నే, దూడల్సాల వేపొకసారి దృష్టి పోనిచ్చి, ఒచ్చి అన్నం ఆరబెట్టిన తగరపు గిన్నె ముందు చతికిలబడింది.

రొయ్యపులుసో, నాలుగు ముద్దలు తిని ఇన్ని మంచినీళ్ళు తాగాక కాస్త తృప్తిపడి "ఈ పూట మిగిల్న పాల చుక్కలేవే?" అంది ఖాళీ తప్పాలాలోకి తొంగిచూస్తూ.

"వైద్యుడు గారింటికి చుట్టాలొచ్చారంటే పోసేశా. ఎలాగా ఆరికి బాకీ, ఉన్నాంగా?"

"ఏటే?. బాకీ వుంటేమట్టుక్కి?. ఇయ్యాలిత్తా. రేపిత్తా అంటూ ఎగేసెయ్యాల గానీ.. శెడబుట్టావే ఫాడుపిల్లా" కోడల్ని శపించుకుంటూ తిండి పూర్తిచేసి గిన్నెలోనే నోరు పుక్కిలించి లేచి, అక్కడే వున్న నులక మంచమెక్కింది రత్తమ్మ.

ప్రతిరోజూ మల్లమ్మకీ చీవాట్లు, వరిపాటే అయినా అసలే చిరాగ్గా వున్నందువల్ల విసుగనిపించి "తోడేసిన పాలు తోడుకునే దాకానన్నా బతుకుతుందో, లేదో నన్నంత ముసిలిదైపోయినా కాపీన్యం మాత్రం ఇంకా వొదల్లేదు!" అని మనసులో అనుకుంటూ, నల్లమందు మాత్రా, మంచి నీళ్ళ చెంబూ తెచ్చి రత్తమ్మకిచ్చి పిల్లల్ని స్నానాలకు పిలిచింది మల్లమ్మ. కంచాల ముందొచ్చి కూర్చున్న పిల్లలందరి మధ్యా చెంద్రం లేకపోగానే ఆరోజు ఉదయం జరిగిన గొడవంతా మళ్ళీ గుర్తొచ్చింది మల్లమ్మకు.

రోజూలాగే ఆరోజూ తనతోపాటే పెందరాలే లేచి ఇంటి పనుల్లో సాయంచేసిన చెంద్రం పాలు తీసేందుకు దూడల్సాల్లో కెళ్ళాడు.

"ఏదో ఈనాటికి పిల్లలైనా కాస్త చేతి కందుకున్నారు గదా" అని సంబ్రబడుతూ, వీధివాకిలికి కళ్ళాపు జల్లుతూంది మల్లమ్మ.

మల్లమ్మ సంతోషించినంత సేపుపట్ట లేదు. వెనక వేపుమంచి వినవచ్చాయి రత్తమ్మ పెడుతూన్న రంకెలు. చేతులో పనలాగే ఒదిలేసి అటుపరుగెత్తిన మల్లమ్మ "ఏవిట్రా చెంద్రం ఈ గొడవంతానూ?" అంది. రత్తమ్మెత్తిన క్రర చెంద్రం నెత్తిని పెట్టకుండా పట్టుకుంటూ.

"ఏంలేదమ్మా. ఆవుపాలని చెప్పి, నీళ్ళు కలిపిన గేదెపాల్ని నాయుడు గారింటికి పోస్తూంది మామ్మ. జబ్బు పిల్లాడి కిచ్చేవి దగా చెయ్యడం పాపం కదానని వెల్లాపు పాలు పోసి పంపా. అంతే." అన్నాడు నవ్వుతూ చెంద్రం.

"ఆ. ఏడిశావ్లేరా. ఎదవసన్నేసి. పాపవంటు. పున్నెవంటు! ఏటో ఇయ్యన్నీ సచ్చినాకటి మాట. మరి నేనూ ఇసుమంటి భయాల్ను నమ్మకూర్చునుంటే! మీరంతా ఇప్పుడేం తిని బతికే ఓళ్ళురా ఎండుగడ్డి?"

"ఒకర్ని దగాచేసి తినే తిండికన్నా అది నయమేగా?" అన్నాడు మెల్లగా చెంద్రం. పావుచెవుల రత్తమ్మ కెలాగో వినిపించేసినట్టుంది మాట.

"ఇన్నావు టే అమ్మీ. ఈ చెంద్రం పొట్టపొగురూ! అడ్డగడ్డే తిని బతుకుతాడో, మరోటే తిని బతుకుతాడో నాకు తెల్దుగానీ. ఇటు పీద ఆడికి కొంపతి ముద్ద పెట్టావో? నే పస్తుండి సస్తా తెలిశిందా?" అంది పళ్ళు లేనందున కోప తీరా ఇగుళ్ళు కొరుక్కుంటూ రత్తమ్మ ఏవనేందుకూ తోచక మౌనంగా మల్ మ్మింట్లో కెళ్ళిపోతే దూడలన్నింట్ల సాల్లో కట్టేసి తనూ బడి కెళ్ళిపోయాడ చెంద్రం.

"అయినా. నీ సదువు సట్టబండలైతే నీవల్లొచ్చిందే ఇదంతానూ. ఆణ్ణి సద య్యొద్దేమ్మ తల్లీ, అంటూ నే నెం మొత్తుకున్నా ఇనక నన్ను పోసిపొమ్మని స వ్వేశావ్. మరి ఆడికింకెంత శేపూ ఆ బేమ్మర బాసా, బేమ్మర్ల నీతులూ అబ్బుతున్నయే గాని, మన బతుకు తెరుపూ మన ఒయిన ఎందుకొత్తై?" అని తన్లోతనే మాట్లా కుంటూ మెట్టు మీద చతకిలబడిం రత్తమ్మ. అంతే పరగడుపుతో పొద్దు వెళ్ళినవాడు. మధ్యాన్నం ఇంటికొచ్చినపు కూడా, పసువులకు గడ్డి నీళ్ళూ చూపించి తనూ కడుపునిండా నాలుగుచేతుల నీళ్ళు నూద్దగ్గరే తాగేసి, దీనంగా తనవే చూస్తూ నిల్చున్న తల్లిని తిరిగి, తిరి చూసుకుంటూ బడికెళ్ళిపోయాడు. ఇం కన్నా ఎక్కువ గొడవలు జరిగినప్పుడలా కూడా ఇంటికి రావడం మాని ఎరగ చెంద్రం ఇవాళ సాయంత్రం పాలు పిం డానిక్కూడా రాకపోవడంవల్ల మల్లమ మనసు మరింత ఆందోళన పడిపోతూంది అయినా మనసులో ఎన్ని బెంగలుంటే మాత్రం అస్వతంత్రరాలైన తనేం చెయ గల్దని. ఛీ. ఏవజ్జీవనం బానిసగా బతి తనదీ ఓ బతుకేనా?

చెంగుతో కళ్ళు తుడుచుకుని పిల్లలకి ఒడ్డనకానిచ్చి, చెంద్రంతో పాటు తనూ పస్తే పడున్నందున, ఇంటిపన్లు పూర్తి కాగానే ఒచ్చి వసారాలో స్తంభానికి జేరబడి కూర్చుంది మల్లమ్మ.

చిన్నప్పట్నుంచీ సవిత్తల్లివల్ల కష్టాల పడుతూ, భవిష్యత్తులోనైనా తనకి సుఖం వుండక పోతూందా అని, పుట్టెడాశతో గాలిమేడలు కట్టుకుని మురుస్తూన్న తనని పట్టుదలగా కోరి వీరయ్య పెళ్ళి చేసుకున్న

గాడే, ఒక్క కష్టం అనుభవించడానికి మాత్రమే తను జన్మమెత్తిందని నిశ్చయించుకున్న మల్లమ్మ, పులిబోనులో కెళ్తున్న మేకపిల్లలాగ రత్తమ్మింట్లో పాదం పెట్టింది.

అయితే వీరయ్య తను భయపడ్డంత దుర్మార్గుడు కాకపోవడమే గాకుండా తనని కోడంటికం పెడుతూన్న రత్తమ్మని కూడా అప్పుడప్పుడూ మందలిస్తూండడం చూసి తన గుడ్డి అదృష్టానికి మురిసిపోయింది మల్లమ్మ.

ఆపాటిగానన్నా మల్లమ్మెన్నాళ్లో సుఖ పడలేదు. ఒకరోజు మదిలి గోడ మీదనించి తనని రహస్యంగా పిల్చిన పొరుగింటి కొండమ్మ, "మీ ఆయన గూడెం నుంచెవత్తెనో లేవదీసుకొచ్చి ఆ పూరిపాకలో పెట్టుంచాట్టేమల్లీ?".. అని మెల్లగా చెవిని వేసింది.

"అలాగా ఒదినా?" అని బాధగా అంటూ పెంటదిబ్బ మీదెక్కి ఆ గుడిసె వేపు చూసిన మల్లమ్మ అవమానంతోటీ ఆశా భంగంతోటీ కుంగిపోతూ ఇంట్లో కెళ్లి పోయింది.

అంతే అనాటి నుంచి రోజుకు రోజా

చక్రాల్లో చెంద్రం

వీరయ్య పెట్టే బాధలూ, రత్తమ్మ పెడుతూన్న రంపపు కోతకి మించిపోసాగాయి. ఇన్ని ఇబ్బందుల్ని మల్లమ్మ ఓర్పుతో భరించుకొస్తూన్నా, తల్లి పడుతూన్న కష్టాల్ని చూసి సహించలేని చెంద్రం మాత్రం తరుచూ తండ్రితోనూ నాయనమ్మతోనూ వాదించి అందుకు ఫలితంగా చావుదెబ్బల్ని తింటూండేవాడు.

చెంద్రాని దొక ప్రత్యేకమైన మనస్తత్వం. ఎవరికన్యాయం జరిగినా ఏప్రాణి కష్టపడ్డా అతను మాట్లేకపోయేవాడు. అయితే ఏ గొప్ప ఇంటి బిడ్డకన్నా ఈ అలవాట్లుండి వుంటే భవిష్యత్తులో ఆదర్శవంతుడుగా వుండగల్గే లక్షణాలుగా అవి ప్రజల కనిపించేవేమోగాని చెంద్రం విషయంలో ఈ అలవాట్లు "పాలమ్ముకునే వాడికింత పెత్తనం, ఇంత నోరు దురుసుతనం వుంటే ఎక్కడ మన్నుతాడూ" అన్న అపఖ్యాతి తెచ్చి పెట్టడమే గాకుండా ఎన్నో కష్టాల కారణమయ్యాయి.

ఒకసారి మునసబుగారి బండి కింద ఒక ముసలివాడు పడిపోతే ఆ బండిలో అతన్ని



వదేసి త్వరగా హాస్పిటల్‌కి తీసుకెళ్లమని ప్రాధేయపడ్డాడు ఆవార్నే బడికెళ్తూ, ఈ విపత్తుని చూసిన చెంద్రం.

అయితే ఆపటే తన పని అడిపోయిందని విసుక్కుంటూన్న మునసబు, బండి కడ్డం నిలబడ్డ చెంద్రాన్ని తిట్టి అవతల కీడ్పించడమే గాకుండా తిరిగొచ్చాక వీరయ్యతో చెప్పి వాన తన్నించాడు.

ఇంకోసారి స్నేహితుడింటి కెందుకో వెళ్ళిన చెంద్రం అప్పటికి మూడురోజులాయి జ్వరంలో వున్న అతని తల్లి ఆకలితో శోషపోవడం చూసి దబ్బున తను పాలుపోసే ఒకరింటి కెళ్లి నాలుగు రూపాయలు అడిగి తెచ్చి ఆ అమ్మకి మందులూ, కాఫీ వగైరా లన్నీ తెచ్చిచ్చి సాయపడ్డాడు.

అయితే తరవాత ఒక నాలానికల్లా బాగా కోలుకుని ఆ మనిషి తిరిగి దంపుకి వెళ్లి సంపాదిస్తున్నా, ఎన్నిసార్లడిగినా చెంద్రం బాకీ మాత్రం ఇవ్వలేదు. పాపం చేసేదిలేక, తీరుబడున్నప్పుడల్లా బజార్లో కూలిగంపలు మోసి రత్తమ్మకు తెలియనివ్వకుండా ఎప్పట్లా సొమ్ము సర్దేశాడు చెంద్రం.

ఇవన్నీ చూస్తూ ఊరుకోలేక మల్లమ్మ ఎప్పుడైనా గనక మందలిస్తే, "ఇంతమాత్రమన్నా ఒకరికి సాయపడకపోతే ఇక మనుషులమై ఎందుకు పుట్టినట్టమ్మా" అనేవాడు చెంద్రం.

ఇవన్నీ గుర్తు తెచ్చుకుంటూ పరాగ్గా కూర్చునున్న మల్లమ్మ గాలికి తలుపు ఊగిన చప్పుడు వినగానే చెంద్రమే వచ్చాడన్న భ్రమతో దబ్బున లేచింది.

"ఎన్నెల గోడ మీది కెళ్లిపోయింది గదా. నువ్వింకా తొంగో లేదంటే. అమ్మా?" అంది ఓ నిద్రకాచిన్ని లేచిన రత్తమ్మ మంచం కింది మంచినీళ్ల చెంబు నందుకుంటూ.

"పాలముంతల్లో తోడుపొయ్యాలత్తమ్మా" అంటూ లోపలి కెళ్లి ఆరిపెట్టిన ముంతల్లో తోడు చుక్కలు వేసి ఉట్టి మీద పెట్టేసి పదుపుకుంటూన్న పుస్తకాల్లో దీపం చుట్టూ అలాగే పడుక్కుని నిద్రపోతూన్న పిల్లల్ని సరిగ్గా చాపల మీద పడుకోబెట్టి దీపం తగ్గించి తలుపోర వాకిలి చేసి మళ్లి స్తంభం వద్దనే కూర్చుంది మల్లమ్మ.....

"ఆ పెద్దగాడిద మద్దినేగొచ్చి ముద్ద తిన్నాడా?"

"వాడి కన్నం పెడితే నువ్వు వస్తుంటూ

న్నావ్‌గా?"

"అందుకని?.. అమ్మా కొడుకూ బిగుసుకుని కూకున్నారేంటే? ఏటో, అన్నా, ఆడివా మీ కోసరమేగానీ, సచ్చేముండని నాకేం కావాలే ఇంకా.... ఏటో ఊరోళ్ల మద్దరించుకుంటూ ఆడు బొత్తిగా బైరాగోడై పోతున్నాడు గందానని. 'కాంత కుర్రోడికి బయంసెప్పు బాబూ' అని ఆ పంతుల్ని బతిమలాడొచ్చా—"

"ఆ? ఎంత పని చేశావత్తమ్మా. సీకటంటే వాడికి సచ్చేంత బయం. వెనకటికి వాళ్ల నాన్న గదులో పెట్టి గొళ్లెం వేసేటరికే ఫెళ్లున జెరం ఒచ్చెయ్యలేదూ?" అంటూ దబ్బున లేచి బయల్దేరబోయింది మల్లమ్మ.

"ఆ! ఆగవే సన్నాసీ! అందుకని ఇంత రాత్రి వేళ ఆడకూతురొక్కత్తెవ్వూ ఈదిని బడి పోతానంటావుటే. ఆ పంతులికి, మాట్కికే పిల్లల్లేరనా?" అంటూ ఒక్క కసురు కసిరింది రత్తమ్మ. చేసేదిలేక మళ్లీ వసారా మీదికొచ్చి చతికిలబడింది మల్లమ్మ. ఏదో అర్థంకాని బాధ మల్లమ్మని దహించేస్తూంది.

"అబ్బ? ఏవిటీ తాపం?" అనుకుంటూ పెంటదిబ్బ మీదికెళ్లి ఆ పూరిగుడిసె వేపు చూసింది మల్లమ్మ. అంతా ఒకే చీకటి. తన పిచ్చిగాకపోతే ఏడాదిగా ఖాళీ అని తెలుసుండీ ఇప్పుడు తనా ఇంటి వేపు ఎందుకు చూసినట్టూ? అదే తనకీ అర్థం కావడం లేదు.

ఇప్పుడే కాదు. శరీరకంగా మానసికంగా తన కెప్పుడెలాటి చిరాకు ఒచ్చినా దిబ్బ మీది కెళ్లి పాడుపడ్డట్టుగా వున్న ఆ యింటి వేపు కాస్సేపు భ్రమగా, ఆత్మబంధువుల్నెవర్నో చూసినట్టు చూడ్డం, వైరాగ్యం, విషాదంతో కూడిన వింత తృప్తేదో మనసు కల్గడం సంవత్సరం నుంచీ తనకు పరిపాటైపోయింది. అయితే ఈ రాత్రి ఎన్నిసార్లలా చూసినా మనసుకి స్థిమితం కుదరడంలేదు తనకి.

ఏడాది క్రితం సరిగ్గా ఇలాంటప్పుడే ఆదరా బాదరా తన పినతండ్రి లోపలికొచ్చి "ఆ దొంగముండని ఎంతేసుకుని ఈ ఊరిగాడు రంగం ఎళ్లిపోయాట్టే అమ్మీ?" అన్నాడు రొజుకుంటూ. "నిజంగా నేనా బాబాయి?" అంటూ దబ్బున దిబ్బ మీది కెళ్లి ఆ గుడిసె వేపు చూసింది తను. వెంటనే ఏదో అర్థం తెలియని వైరాగ్యం స్థిరంగా నాటుకుపోయింది తనలో. అయితే తన స్థితికి బాధపడుతూ తండ్రి కోసరం చెంద్రం పడ్డ శ్రమా, చేసిన ప్రయత్నాలూ ఇన్నీ అన్నీకావు.

అలాంటి చెంద్రం కోసరం తనిప్పుడేం చేసింది? ఎప్పుడూ మాత్రం ఏంచేసి ఒరిగించింది? ఇలా యమయాతన పడుతూ రాత్రంతా ఎలాగో గడిపేసిన మల్లమ్మ, తెల్ల తెల్లవారుతూన్నప్పుడే లేచి ఇంట్లో ఎవ్వరితోనూ చెప్పకుండా పెరటి దడి, తడికెని దగ్గరగా వేసుకుని చీరె చెంగు ఒంటినిండా కప్పుకుంటూ నాలుగు వీధులూ నడిచి పెరటి దోవని పంతులింట్లో ప్రవేశించింది.

"ఇంత పెంద్రాలే ఇలా ఒచ్చావేం మల్లమ్మా." అన్నాడు అప్పుడే నిద్రలేచిన పంతులు ఆవలించుకుంటూ.

"అదే బాబూ, మా చెంద్రంగాణ్ణి—" చేతుల్నలుపుకుంటూ అంది మల్లమ్మ.

"ఆ. అన్నట్టు కాస్త భయపెడదావని!" అంటూ మేకునున్న తాళం చెవి తీసుకుని నూతివేపు నడిచాడు పంతులు.

"ఆ. ఆ ధాన్యంకొట్లోనా?" బలు వెక్కిన గుండెల్ని చేత్తో రాసుకుంటూ పంతులు వెంట నడిచింది మల్లమ్మ.

"ఒరేయి చెంద్రం?" అని పిలుస్తూ తాళం తీసి లోపలి కెళ్లిన పంతులు "అయ్యో?" అని ఒక్క అరుపరుస్తూ వెనక్కి గెంతాడు.

"ఏం బాబూ? ఏవయిందీ నా చెంద్రానికీ" అంటూ తొంగి చూసిన మల్లమ్మ, "నా బాబూ" అని వెర్రిగా ఒక్కకేక పెడుతూ వెనక్కి ఒరిగిపోయింది.

"కుయ్యో, మొర్రో? మంటూ పంతులు పెట్టిన కేకలికి వీధుల్లో వారంతా పోగై చేతిని చుట్టుకునున్న నాగుపాముతో సహా చెంద్రాన్నివతలికి తీసుకొచ్చారు. ఒళ్లంతా కరిచేస్తూన్న పాపుసీకని ఎలాగో చెంద్రం పట్టేసుకు నుంటాడనీ, అందువల్లే విషం ఎక్కి ఒళ్లు కొయ్యబారిపోయినప్పుడు చేతులోవున్న సర్పం కూడా చచ్చిందనీ అందరూ కలిసి నిశ్చయించి, ఎవరికి తెలిసిన పాము ప్రమాదాల్నివారు వింత వింతలుగా చెప్పసాగారు.

"ఓ రాత్రి పంతులుగారూ, చచ్చానండీ" అన్న కేకలు వినిపిస్తే ప్రయివేటు కొచ్చిన కుర్రాళ్లెవర్నన్నా పంతులు తన్నుతున్నాడేమో అనుకున్నాం" అని కొందరూ,

"ఒళ్లంతా బాధ. తలుపు తియ్యండీ అంటూ అర్ధరాత్రి తలుపులు గుంజిన చప్పుడు స్పష్టంగా వినిపించి ఇంటి భూత వైద్యుడేదన్నా మంత్రిస్తున్నా డనుకున్నాం మేమంతానూ" అని మరికొందరూ వగిచారు.

"పసిపిల్లాణ్ణిలా బలవంతాన్న చంపేశాడు. వీణ్ణి నిజంగా పోలీసుల కప్పగించాద్దూ" అని కొందరు చాటుగా ఎగిరితే "ఏదో ఇరుగూపొరుగూ విరోధం చేసుకోవడం తప్ప అతను మాత్రం చెయ్యాలని చేశాడా పాపం" అని సమదాయించారు మరికొందరు.

"బాబూ, అయిందేదో అయింది. ముందా మల్లమ్మకి తెలివి తెప్పించే ఉపాయం చూడండి బాబూ" అని వాపోయాడు పంతులు.

అంతవరకూ ఆమాటే మర్చిపోయి బాతాఖానీ కొడుతూన్న వారంతా మల్లమ్మ



'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్ తో వేసిన బొమ్మలు మాత్రమే పంపవలెను. సాధారణంగా 4″×2″, 4″×4″ చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

ఇతరుల శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.

విలో కంపెనీ, మద్రాసు 1.
R-22.76

ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు
ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది
లోధ్ర
66 సంవత్సరముల నుండి ప్రసిద్ధిగాంచినది

కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ. సికిందరాబాదు. మధుర.
బరహంపురం. బెంగుళూరు

చుక్కల్లో చంద్రం

చుట్టూ చేరి శాయశక్తులా ప్రయత్నించి ఎలాగో తెలివి తెప్పించారు.

మెల్లగా కళ్ళువిప్పి వెర్రిగా నాలుగు వేపులా ఓసారి కలియజూసిన మల్లమ్మ ఏదో అర్థంగాని మొండి ధైర్యం తెచ్చుకుని చంద్రం దగ్గర చేరింది.

''నాబాబూ, నాచంద్రం ఈపాడులోకం నీవంటివాళ్ళ నెప్పుడూ అర్థంచేసుకో లేదురా నారాజా, అందుకే నీకీ సహాయం చేసి పుణ్యం కట్టుకున్నాడు పంతులు. వెళ్ళు బాబూ. మవ్వుండదగ్గ పుణ్యలోకానికి నువ్వెళ్ళు'' అంటూ చంద్రం చెక్కిళ్ళు తనివి తీరా ముద్దుపెట్టుకుని లేచిన మల్లమ్మ లంగోస్త్రంతో కళ్ళు తుడుచుకుంటూ అపరాధిలా అక్కడే నిలబడున్న పంతులుకి చెయ్యెత్తి ఒక్క దండంపెట్టి, మళ్ళీ వెళ్ళి చంద్రాన్నింతసేపు ఒళ్ళంతా తడివి తల నిమురుతూ లేచి చీరె పిడుచుకుంటూ ఇంటికి బయల్దేరింది. ఆమె ప్రవర్తనని బట్టి మతేమన్నా భ్రమించిందేమో నన్న భయంతో ఒకరిద్దరు వెంటరాబోతే ఒద్దని వారించి వెళ్ళిపోయింది మల్లమ్మ.

''పాపం! ఇంత దుఃఖం ఎలా భరిస్తుందోగానీ. చిన్నవాడైనా మాదొడ్డవాడు చంద్రం!'' దారిపొడుగునా ఈమాటే మల్లమ్మ చెవుల్న పడుతూంది.

సగందారి వెళ్ళేసరికే ఏడ్చుకుంటూ ఎదురైన మల్లమ్మ పిన తండ్రి, మల్లమ్మని ఆదరంగా పట్టుకునిబయల్దేరాడు. ధైర్యం చెపుతూ.

''ఒద్దు బాబాయి? ఇంటికెళ్తున్న నాకు సాయం ఎందుకూ! అక్కడ నాచంద్రం ఒంటిగాడైపోయాడు. దబ్బున నువ్వెళ్ళి వివరంటా వాణ్ణి సాగనంపెరా.'' దుఃఖాన్ని దిగమింగు కుంటూ వెళ్ళిపోయింది మల్లమ్మ.

అదివరకే ఈకబురు విన్న రత్తమ్మ కుమిలి కుమిలి ఏడుస్తున్నదల్లా. కోడల్ని పట్టుకుని బోరుమంటూ చంద్రం మంచితనాన్నంతా వర్ణించి, తనకర్మకొద్ది కత్యాన్ని తనే నిందించుకో సాగింది.

''హు? నాచంద్రాన్ని బలితీసుకున్నా గాని నీకళ్ళు విడలేదు గాడాల్ను'' అంటూ వెర్రిగా ఒక్క నవ్వునవ్వి, పిచ్చిదానిలా కాస్సేపిటూ అటూ తిరిగాక పాలో కెళ్ళి దూడల్నొదిలింది మల్లమ్మ. చెంగుచెంగున గెంతుకుంటూ వచ్చిన దూడేదు తనని ఒదిలింది చంద్రంకాదని తెల్సుకోగానే పొదుగుతో మూతి పెట్టకుండా బెదురు చూపులు చూడసాగాయి. పశువులకు తిండి ముందు పెట్టి పాలు తీసేందుకు కూర్చుంది మల్లమ్మ. వెనక్కు తిరిగి మూజూచిన ఆవులు చంద్రం కాదని తెల్సుకోగానే, గోలెంలో తిండి ముట్టుకోకుండా ఉండిపోయాయి. చేసేదిలేక కళ్ళు తుడుచుకుంటూ బియ్యం చేటవముందు పెట్టు కూర్చుంది మల్లమ్మ.

పిల్లలందర్నీ దగ్గర కూర్చోపెట్టుకుని కుములుతున్న రత్తమ్మ ఇరుగు పొరుగూ పరామర్శకి వచ్చినప్పుడల్లా ఓరాగం పెడుతూంది. పగలంతాబెంగగా తిరుగుతూ దీపం పెట్టగానే వెళ్ళి నిద్రపోయారు పిల్లలు.

పిల్లలా లేచిన రత్తమ్మ కర్రతో దారి తడువుకుంటూ, బ్రమపడ్డట్టు ఆరుబయట కూర్చునున్న మల్లమ్మ వద్దకొచ్చి ''ఏడుస్తున్నావా అమ్మా?'' అంటూదగ్గర కూర్చుంది మల్లమ్మ చెక్కిళ్ళు చేతో తడువుతూ.

మల్లమ్మేమీ మాట్లాడ లేదు.

''పాడుముండని. ఇన్నాళ్ళూ నిన్నెంతో ఉసురు పోసుకున్నాను.. నాజిమ్మడితే నిన్ను నానా కూతలూ కూశాను. ఏపాపాన్నబోతానో పాడుదాన్ని. ఇదిగో, చేసిన పాపం శానగానీ, ఈపైని ఇల్లూ దూళ్ళూ అన్నీ నువ్వే చూసుకుని నీపిల్లల్తోపాటు నాకింత ముద్ద పడెయ్యి చాలు. నల్లమంద ముండ''ని అంటూ చెంగునున్న తాళాన్నిప్పి బలవంతంగా మల్లమ్మచేతులో పెట్టేసి, తనబరువు తీరిందన్నట్టుగా అక్కడే చెంగు పరచుకుని నడుం వాల్చింది.

ఉన్నట్టుండి రత్తమ్మలో కల్గిన ఈ ఈమార్పుకి విస్తుబోయి కాస్సేపు కూర్చున్న మల్లమ్మ మళ్ళీ ఎప్పట్లా బాగా తన ఆలోచనల్లో మునిగింది. అన్నీ చంద్రాన్ని గురించిన సంఘటన్లే.

తనయాతన్లని చూసి సహించలేక చెరువుదగ్గర రావిచెట్టు కిందనున్న విఘ్నేశ్వరుడి పాదాలమీద పడి విలపించసాగాడు చంద్రం.

''దేవుడి పాదాలమీద కన్నీరు కారుస్తావట్రా. దుర్మార్గుడా'' అంటూ చంద్రాన్ని ఆవతలకీడ్చి నీళ్ళు తెచ్చి విగ్రహాన్ని కడగ బోయాడు స్నానంచేసొస్తున్న

ఒక బ్రాహ్మడు

స్నానానికొస్తూన్న పెద్దకరణం. చెవిని ఈవిషయం పడగానే—

"వాళ్లేవయ్యా ఒక్క జీవకారుణ్యం తప్ప అన్నెంపున్నెం ఎరగని ఆచెంద్రం కళ్లనీళ్లు ఆలు బిడ్డల్ని సురు పెట్టుకుంటూ, అక్రమపుదార్ని మసిలే, నీచేతినీళ్లకన్నా ఎంతో పవిత్ర మైనవేలే. మహా శుద్ధి చెయ్యొచ్చావ్." అన్నాడు అందరి ఎదుటానూ.

"నిజం నా చెంద్రం దేవుడు. నాచెంద్రం దేవుడు" అని పైకే వెర్రిగా అనుకో సాగింది మల్లమ్మ.

"నాచెంద్రం. నాచెంద్రం. ఇకమీద నన్నా నాచెంద్రం చాటున నీతిగా బతుకు దామనుకొని, ఆపాపపు బతుకుని అప్పుడే ఒదిలేసి పుట్టెడాసెతో నేనొచ్చానే మల్లీ!" అని వాపోతూ ఒచ్చి మల్లమ్మ రెండు చేతుల్నీ పట్టుకున్నాడు వీరయ్య, భర్త లోని మార్పుకి భ్రమ పట్టినట్టుగా ఒక్కనిముషం అతనివంకచూసి, "నాబాబూ! ఇప్పుడు గనక నువ్వుండి వుంటేనే!" అను కుంటూ భర్త భుజంమీద వాలిపోయింది మల్లమ్మ.

"అమ్మా?"గలగలా నవ్వుతూ. చెంద్రం పిల్చినట్టయింది. ఇదేవిటి? తనభ్రమా? వెర్రిగా వాలుగు వైపులా చూశాక పైకి చూసింది మలమ్మ.

"చూశావా అమ్మా? నేబతికుండగా తీరని నాప్రయత్నాలన్నీ ఇప్పుడు ఫలిం చాయి. నాకోరికలన్నీ తీరాయి. నువ్వు సుఖంగా సంతోషంగా వుండడవేనమ్మా నాక్కావలసింది. శెలవు." అంటున్నాడు. చేతులు జోడించుకుని చిరునవ్వుతో చెంద్రుడి మధ్య నిలబడున్న చెంద్రం.

"అయ్యో నాతండ్రీ! నువ్వు అనుభ వించని సుఖం, నువ్వుపొందని స్వేచ్ఛా! నాకు మాత్రం ఎందుకురా బాబూ! ఒద్దు ఒద్దు" వెర్రిగా అరిచింది మల్లమ్మ.

"ఏమిటే అమ్మీ. ఎక్కడ చూశావే వాణ్ణి?" పక్కనే నిలబడ్డ వీరయ్యా పడుక్కుని లేచిన రత్తమ్మా ఒకేసారి అడిగారు మల్లమ్మని.

బోసినోరు వెళ్లబెట్టుకునున్న రత్త మ్మనీ, బలువుగా ఊపిరాడులేక్నా నిల బడున్న వీరయ్యనీ. రెండు చేతులా దగ్గ రగా తీసుకుంటూ,

"అడుగో కనిపించడం లేదూ. ఆచుక్కల మధ్యనున్న చెంద్రుళ్లో నాచెంద్రం" అంది దుఃఖంతో కూడిన ఆనందంతో మల్లమ్మ.

వారందర్నీ ఏకంచేసినందుగ్గాను చెంద్రం రాల్చిన ఆనంద భాష్పాలేమో నన్నట్టుగా ఆముగ్గురిమీదా చల్లని చినుకుల్ని రాల్చింది ఎట్నుంచో ఒచ్చిన ఒక చిన్న మబ్బు. ●